ఎస్ఎస్ఎల్‌సీ విద్యార్థులకు మార్గదర్శకం 7
పరమాణుశక్తి, ఇంధన పరివర్తనపై చర్చాగోష్ఠి



నేటి నుంచి మెట్రో భారం
● 46 శాతం పెరిగిన చార్జీలు
● తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్రయాణికులు
7

ఢిల్లీలో గెలుపుపై బీజేపీ సంబరాలు
● టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకున్న కార్యకర్తలు
● డీకే శివకుమార్ గ్యారెంటీలు ఢిల్లీలో తుస్సు : ప్రతిపక్షనేత అశోక్



విజయేంద్రకు మిఠాయి తినిపిస్తున్న చలవాది నారాయణస్వామి

పంపకాలే..పట్టించాయి..!

● ఏటీఎంలలో నగదు పెట్టేవారే తస్కరించారు ● వాటాల్లో తేడాలతో గొడవపడి దొరికారు





బెంగళూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): తెలివిగా స్కెచ్ వేశారు..ఏటీఎంల్లో నగదు లోడ్ చేసే సమయంలో డబ్బు దోచుకున్నారు. కానీ పంపకాల్లో తేడా వచ్చి దొరికిపోయారు. ఏటీఎంలలో నగదు భర్తీ చేసే ఉద్యోగులు మోసాలకు పాల్పడ్డారు. బయటి వ్యక్తులతో కలిసి నగదు మాయం చేశారు. కొంతకాలం కలిసిమెలిసి ఖర్చు చేశారు. ఎవరెవరు ఎంత ఖర్చు చేశారో లెక్కలు వేసుకుందామని ఒకచోట కలిశారు. అక్కడ విభేదాలు తలెత్తి.. గొడవకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు.. అక్కడికి చేరుకుని అందరినీ అదుపులోకి తీసుకున్నారు. 'గొడవ సరే.. ఇంతకూ అంతంత డబ్బు ఎక్కడ సంపాదించి పంచుకున్నారు..?' అని ఆరా తీశారు. దీంతో ఏటీఎంలో భర్తీ చేసే సొమ్ములో అప్పుడప్పుడు కొంత సొంతానికి తీసుకున్నట్లు తెలిసింది. దీంతో ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్యూర్‌వాల్యూ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో క్యాష్ లోడర్స్‌గా పనిచేసే జగ్గేశ్, మనోహర్, గిరీశ్, గతంలో పనిచేసి వదిలేసిన సమీర్, జశ్వంత్, కారు డ్రైవ శివ(సమీర్ స్నేహితుడు)ను అదుపులోకి తీసుకున్నారు.

ఇలా మాయ..

క్యాష్ లోడింగ్‌కు వెళ్లిన సమయంలో ఏటీఎంలలో 70 శాతం నగదు మాత్రమే ఉంచేవారు. మిగిలిన సొమ్ము కాజేసేవారు. ఏటీఎంలు రిపేరీ చేసే సమయంలోనూ పాస్‌వర్డ్ తెలుసుకుని, నగదు కాజేసేవారు. ఆడిటింగ్ జరగని ప్రాంతాల్లో ఉన్న ఏటీఎంలను మాత్రమే తస్కరణకు ఎంచుకునేవారు. ఆడిట్ జరుగుతుందని అనుమానం వస్తే.. తమవద్ద నిల్వ ఉంచుకున్న సొమ్మును భర్తీ చేసేవారు. ఆడిటింగ్‌లో పట్టుబడకుండా తప్పించుకునేవారు. ఈ ఆరుగురి ముఠా రూ.కోటి దాకా దోచుకున్నట్లు తెలుస్తోంది. కాజేసిన సొమ్ముతో ఆరుగురూ గోవాకు వెళ్లి జల్సా చేసేవారు. ముగ్గురు నిందితులు తమ కుటుంబ సభ్యుల పేరిట కార్లు కొనుగోలు చేశారు. మిగిలిన ముగ్గురు అప్పులు తీర్చి, ఇతర అవసరాలకు వాడుకున్నారు.

ఇలా దొరికారు..

రెండేళ్లుగా కాజేసిన సొమ్ము లెక్కలను తేల్చుకునేందుకు కెంపేగౌడలే అవుట్ సర్వీస్ రోడ్డులోని ఓ టీ స్టాల్‌లో జనవరి 25న ఆరుగురు సమావేశమయ్యారు. పంపకాలలో వ్యత్యాసాలపై చర్చించే సమయంలో గొడవ మొదలై.. తారస్థాయికి చేరింది. దదీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సమీర్ (26), మనోహర్ (29), గిరీశ్ (26), జగ్గేశ్ (28), శివ(27), జశ్వంత్(27)ను అదుపులోకి తీసుకుని విచారించారు. లక్షలాది రూపాయలు వచ్చే వ్యవహారాలు ఏమున్నాయని ఆరా తీశారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుల నుంచి 3 కార్లు, జశ్వంత్ ఇంట్లో భద్ర పరిచిన రూ.8లక్షల నగదు, టీ స్టాల్ వద్ద గొడవ జరిగిన సమయంలో, కారులో రూ.43.76 లక్షల నగదు.. మొత్తం రూ.51.76 లక్షలను నగదు స్వాధీనం చేసుకున్నట్లు మహాలక్ష్మి లే అవుట్ పోలీసులు శనివారం తెలిపారు. దర్యాప్తు కొనసాగిస్తున్నామని అన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా

మంజునాథ్

● ప్రధాన కార్యదర్శిగా రాహుల్ జార్కిహొళి



సీఎం సిద్దరామయ్యతో మంజునాథ్

బెంగళూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా డీసీఎం డీకే శివకుమార్ ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందిన మంజునాథ్ ఎన్నికయ్యారు. ఎన్నికల్లో దీపికారెడ్డి, మం జునాథ్‌ల మధ్య పోటాపోటీ జరిగింది. 2,71,638 ఓట్లు సాధించిన మంజునాథ్ అధ్యక్షుడయ్యారు. మంత్రి సతీశ్ జార్కిహొళి కుమారుడు రాహుల్ జార్కిహొళి యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమింపబడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో సతీశ్ జార్కిహొళి కుమార్తె ప్రియాంక జార్కిహొళి చిక్కోడి నుంచి గెలుపొందగా యూత్‌కాంగ్రెస్ ద్వారా కుమారుడు రాహుల్‌కూడా రాజకీయాల్లోకి ప్రవేశించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన మంజునాథ్ శనివారం సీఎం సిద్దరామయ్యను కలసి ఆశీస్సులు పొందారు.

పాలికె పోరు వాయిదాకు..

మరో అస్త్రం..!





● ఎమ్మెల్యేల కమిటీ కొత్త ప్రతిపాదన
● అన్ని పార్టీలదీ అదే తీరు...!
● ప్రాధికార బిల్లు పరిశీలించాలని డిమాండ్
● 25న సుప్రీం కోర్టులో జరగనున్న విచారణ..
● బిబిఎంపీలో ఆధిపత్యం కోసమే నేతల యత్నం

బెంగళూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): బృహత్ బెంగళూరు మహానగర పాలికె (బీబీఎంపీ)కు ఎన్నికలు ముంచుకొస్తాయని భావిస్తున్న ప్రతిసారి ఏదో ఒక అంశంతో వాయిదాలు పడుతూనే ఉన్నాయి. ఇలా మరోసారి ఎన్నికల వాయిదా వేసేందుకు కొత్త అస్త్రం బయటకు తీస్తున్నట్లు తెలుస్తోంది. బృహత్ బెంగళూరు మహానగర పాలికెకు పాలకవర్గం లేకుండా ఐదేళ్లు సమీపిస్తోంది. ఇలా కారణం ఏదైనా కార్పొరేటర్లు లేకుండా ఐదేళ్లు గడిచిపోతున్నాయి. పాలికె ఎన్నికలకు సంబంధించి విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం సిద్ధమైంది. ఈనెల 25న విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు బెంచ్ అంగీకరించింది. అయితే గ్రేటర్ బెంగళూరు ప్రాధికార బిల్లు 2024ను పరిశీలించి నివేదిక ఇవ్వాలని 14మంది శాసనసభ్యుల జాయింట్ కమిటీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చింది. గ్రేటర్ బెంగళూరు ప్రాధికార ఏర్పాటుపై అభ్యంతరాలు, సలహాలు ఇవ్వాలని తీర్మానించింది. 10న సోమవారం నుంచి 12వరకు ఎనిమిది డివిజన్లలోనూ సభలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ప్రజలు సలహాలు, సూచనలు స్వీకరించి అభ్యంతరాలకు ఏడు రోజులు గడువు ఇచ్చారు. ఎన్నికల పిటిషన్ సుప్రీంకోర్టు విచారణకు వచ్చేందుకు ముందే ఈనెల 21న ప్రభుత్వానికి కమిటీ నివేదిక ఇవ్వాలని భావిస్తోంది. రాష్ట్రప్రభుత్వం సదరు నివేదిక ఆధారంగా ఎన్నికలు జరిపేందుకు గడువు సుప్రీంకోర్టులో కోరనున్నట్లు తెలుస్తోంది.



ముగిసిన కార్పొరేటర్ల కాల పరిమితి

బీబీఎంపీ కార్పొరేటర్ల పదవీకాలం 2020 సెప్టెంబరు 10తో ముగిసింది. అప్పటి నుంచి బీబీఎంపీలో అధికారుల పర్యవేక్షణే సాగుతోంది. ఈ విధమైన పాలనలోనూ పాలికె కొత్త రికార్డు సృష్టించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక కారణం చూపుతూ ఎన్నికలను వాయిదాలు వేస్తూనే ఉంది. ఇందుకు బీజేపీ, కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలందరూ కారకులనే చెప్పవచ్చు. కర్ణాటక మహానగర పాలికెల నిబంధన చట్టం ప్రకారమే బీబీఎంపీ పాలన సాగుతుండేది. యడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీబీఎంపీ పాలనా పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా బీబీఎంపీ కొత్త చట్టాన్ని తీసుకొచ్చారు. వార్డుల సంఖ్యను 198 నుంచి 243కు పెంచారు. ఇది ప్రారంభంలో ఎన్నికలు వాయిదా పడేందుకు కారణమైంది.

నాడు కాంగ్రెస్ పాలనలోనే..

2023లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పాలికెకు ఎన్నికలు జరపాలనే డిమాండ్ పెరిగింది. అందుకు ప్రధాన కారణం శాసనసభ ఎన్నికల్లో అనూహ్యమైన మెజారిటీ సాధ్యం కావడంతో అదే ఉత్సాహంతో బెంగళూరు పాలికెను సొంతం చేసుకోవాలని భావించారు. అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ నాయకులు పట్టుబట్టారు. అయితే బీజేపీ తీసుకున్న నిర్ణయానికి ఎందుకు ముందుకెళ్లాలని భావించారు. ఇలా కాంగ్రెస్ పార్టీ వార్డుల సంఖ్యను 243 నుంచి 225కు తగ్గిస్తూ గెజిట్ జారీ చేశారు. ఆ తర్వాత బీబీఎంపీ సంస్కరణల కమిటీ మళ్లీ ఏర్పాటు చేసి స్థానిక పాలనా నిర్వహణకు కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. బీబీఎంపీని 10 పాలికెలుగా విభజించాలనడంతోపాటు పలు సిఫారసులు చేసి గ్రేటర్ బెంగళూరు పాలనా బిల్లును రూపొందించారు. ఈ బిల్లు అనుమతులు కోరుతూ బెంగళూరు నగరాభివృద్ధిశాఖ మంత్రి, డీసీఎం డీకే శివకుమార్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో బిల్లు పరిశీలనకు 14మంది శాసనసభ్యుల జాయింట్ కమిటీకి అప్పగించారు. ప్రస్తుతం పాలికె ఎన్నికల పిటిష న్ సుప్రీంకోర్టులో విచారణకు వస్తున్న తరుణంలో జాయింట్ కమిటీ గ్రేటర్ బెంగళూరు ప్రాధికార ఏర్పాటుకు సంబంధించి ప్రజాభిప్రాయం తీసుకునేందుకు సిద్ధమైంది. ఇది సకాలంలో జరుపుతారా... లేదా సభలు గందరగోళం అయ్యాయని వాయిదా వేస్తారా... అనేది వేచి చూడాల్సి ఉంది.

వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ అంశం

వార్డుల పునర్విభజన, రిజర్వేషన్‌లు విభజన అంశాలనే అస్త్రాలుగా మార్చుకుని ఎన్నికలను వాయిదా వేశారు. 2006లో అప్పటి ప్రభుత్వం బెంగళూరు మహానగర పాలికెకు 110 గ్రామాలు, 7 నగరసభలు, ఒక పురసభ, ఒక పురపాలికను బీబీఎంపీ పరిధిలోకి తీసుకొచ్చారు. అప్పుడు మూడున్నరేళ్లపాటు ఎన్నికలు జరగలేదు. 2001 ఎన్నికలు మినహాయిస్తే ప్రతిసారి బెంగళూరు పాలికె ఎన్నికలంటే ఏదో ఒక వివాదాన్ని తెరపైకి తీసుకొచ్చి ఎన్నికలు వాయిదా వేసే ప్రయత్నాలు సాగాయి. బీబీఎంపీకి ఎన్నికలు జరిగి పాలకవర్గం ఎప్పుడొస్తుందోగానీ ప్రస్తుతం గ్రేటర్ బెంగళూరు అంశం హల్‌చల్ చేస్తోంది.

పార్టీలు ఏవైనా ఎమ్మెల్యేలు వ్యతిరేకమే

బెంగళూరు పాలికె పరిధిలో 28 శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో బీజేపీ, కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. 198 వార్డుల పరిధిలో కార్పొరేటర్లు పూర్తిస్థాయిలో ఉంటే సమస్యలు ఎమ్మెల్యేల చెంతకు వెళ్లవు. పైగా ఏటా బీబీఎంపీ వేలకోట్ల రూపాయల బడ్జెట్ కలిగి ఉంది. ఇదే కారణంతో ఎమ్మెల్యేల ఆదేశాలకు అనుగుణంగానే అభివృద్ధి పనులతోపాటు అన్ని వ్యవహారాలు సాగుతాయి. కార్పొరేటర్లు ఉంటే ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఉండదనే కారణం కూడా వినిపిస్తోంది. ఇలా ఎమ్మెల్యేలు పాలికె ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. అయితే నగరాభిభివృద్ధి కుంటు పడుతోందని కార్పొరేటర్లు, నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని కోరుతున్నారు.

కెనరాబ్యాంకు చీఫ్ ఎకనమిస్ట్‌గా డాక్టర్ మాధవన్ కుట్టి నియామకం

బెంగళూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ప్రభుత్వరంగ కెనరా బ్యాంకు చీఫ్ ఎకనమిస్ట్‌గా డాక్టర్ జి.మాధవన్‌కుట్టిను నియమించింది. రెండు దశాబ్దాలకుపైగా ఆర్థిక పరిశోధనలు, బ్యాంకింగ్ రంగం, విద్యాసంస్థలలో అపారమైన అనుభవం కల్గిన మాధవన్‌కుట్టికి కెనరాబ్యాంకు కీలకమైన హోదా కల్పించింది. ఈమేరకు నగరంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మాధవన్‌కుట్టిని సాదరంగా స్వాగతిస్తున్నామని ఆర్థికరంగమైన అంశాలలో ఆయన డైనమిక్స్ లోతైన అవగాహన మరింత ప్రగతికి కారణం కానుందని బ్యాంకు ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. మాధవన్‌కుట్టి బిజినెస్ ఎకనమిక్స్‌లో పీజీ చేశారు. అంతర్జాతీయ ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ కల్గి ఉన్నారు. విద్యారంగంలో ఎన్ మిమ్స్, ఐఎంటీ నాగ్‌పూర్, కేజే సోమయ్య ఇన్‌స్టిట్యూట్ ముంబై వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో ఆర్థికశాస్త్రంలో విజిటింగ్ ఫ్యాకల్టీగా వ్యవహరించారు.

కార్మికుల సంక్షేమమే లక్ష్యం..!

● కార్మికుల సేవా సహకార సంఘం ఏర్పాటు ● ప్రైవేట్ ఏజెన్సీల ఆగడాలకు చెక్ ● అధ్యక్షుడిగా కలెక్టర్

బళ్లారి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు ఇదో సుభవార్త. ఇంత కాలం ప్రైవేటు ఏజెంట్లు, ఏజెన్సీల ఒప్పందంతో వివిద కంపెనీల్లో పనిచేస్తూ కార్మికులకు మేలు చేయాలనే ఉద్దేశంతో బళ్లారి జిల్లా యంత్రాంగం కొత్త అలోచనను అమలు చేయనుంది. ప్రైవేటు ఏజెంట్ల ద్వారా వివిద పనుల్లో చేరే కార్మికులు ఇక నుంచి నేరుగా జిల్లా సేవా సహకార సంఘం ద్వారా పనుల్లో చేరేందుకు అవకాశం కల్పించింది. వాస్తవానికి ఇంత కాలం వివిద కంపెనీల్లో ఉద్యోగులుగాను అలాగే సెక్యూరిటీ గార్డులుగానూ పనిచేస్తున్న అనేక మంది కార్మికులు రిజిస్ట్రేషన్ ప్రైవేటు ఎజెన్సీల ద్వారా పనులు దక్కించుకుని విధులు నిర్వహిస్తున్నారు. కార్మికులకు, పనిచేయించుకుంటుండే యజమాని, మధ్యవర్తిగా ఉంటూ ప్రైవేటు ఏజెంట్లు ఉంటున్నారు. కార్మికుడికి ఇచ్చే జీతంలో ఏజెంట్లు కమీషన్ పేరుతో కట్ చేసి కొంతే ఇస్తున్నారు. అలాగే కార్మికులకు ఈపీఎస్, పీఎఫ్ లాంటి సౌకర్యాలు కూడా లేకుండా పోతున్నాయి. కార్మికుల శ్రమను దృష్టిలో ఉంచుకుని బళ్లారి జిల్లా యంత్రాంగం కొత్త ఆలోచనను అమల్లోకి తెచ్చింది. జిల్లా కార్మిక సేవా సహకార సంఘం అనే పేరుతో రిజిస్ట్రేషన్ చేయించింది. ఇందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షుడిగా ఉంటారు. పొల్యూషన్, ఎన్వీరాల్ మెంట్, ఇలా మరి కొందరు అధికారులు కూడా ఇందులో కీలక సభ్యులుగా ఉంటారు. వీరితో పాటు కొన్ని ప్రముఖ కంపెనీల యాజమాన్యం కూడా సభ్యులుగా ఉంటారు. కార్మిక సేవా సహకారం సంఘం ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. బళ్లారి జిల్లాలో అనేక పరిశ్రములు, ఇతర కంపెనీల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనులు చేసే వారు వేలల్లోనే ఉన్నారు. ఇప్పటికీ బళ్లారి జిల్లా కార్మిక సహకార సంఘం ద్వారా 1600 వందల మంది వరకూ దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును అన్‌లైలో ఉంచారు. అలాగే నేరుగా కూడా ఇవ్వవచ్చు, ఇందుకు జిల్లా కార్మిక శాఖ కార్యాయంలో దరఖాస్తును స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇంత కాలం ఎంతో మంది కార్మికులు వివిద ఏజెంట్లు ద్వారా మోసపోయారు. పనులు చేసినా డబ్బులు ఇవ్వకుండా చేతులెత్తిన కంపెనీలూ ఉన్నాయి. అంతే కాకుండా కాంట్రాక్టరు కూడా యజమానికి అందుబాటులో ఉండడం లేదు, కార్మికుడు మాత్రం అందుబాటులో ఉంటున్నారు. ఈనేపత్యంలో రోజూ పనికి వచ్చే కార్మికులకు యజమాని ఎజెంట్లు ద్వారా డబ్బులు ఇస్తున్నారు. కానీ సదరి ఎజెంట్ పనిచేస్తున్న కార్మికులకు జీతాలు సరిగ్గా ఇవ్వని కారణంగా ఎంతో మంది మోసపోతున్నారు. కార్మికుడు, యజమాని మద్య దళారి బాగుపడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త ఆలోచనతో జిల్లా యంత్రాంగం నేతృత్వంలో కార్మిక సేవా సహకార సంఘం ఏర్పాటు చేసింది. ఇది ఎంతో మేలు చేసే కార్యక్రమం అని, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి పేర్కొన్నారు.



శ్రమిస్తే ఏదైనా సాధ్యమే

ప్రముఖ పాటల రచయిత చంద్రబోస్

ఘనంగా ఎడిఫై వరల్డ్ స్కూల్ వార్షికోత్సవం

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధ్యమేనని ప్రముఖ పాటల రచయిత చంద్రబోస్ పేర్కొన్నారు. మండలంలోని వడియంపేట సమీపంలో ఉన్న ఎడిఫై వరల్డ్ స్కూల్ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రబోస్ హాజరయ్యారు. ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రంగస్థలంలోని పాట పాడి అలరించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలను చూస్తుంటే తనకు బాల్యం గుర్తుకొస్తోందన్నారు. తాను చాలా ఇరుకు గదుల్లో చదువుకున్నానని, ప్రస్తుతం ఇలాంటి విశాలమైన పాఠశాలను చూస్తుంటే సంతోషం కలుగుతోందన్నారు. మంచి వాతావరణంలో చదువులు పిల్లల్లో ఉత్తేజాన్ని కలిగిస్తాయన్నారు. విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు, సోషల్ అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టారు.కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ అగర్వాల్, సీఎండీ కామేశ్వరీ, డైరెక్టర్స్ ప్రవీణ్, నవీన్, స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పాటల రచయిత సుభాష్ చంద్రబోస్, స్కూల్ యాజమాన్యం

నేడు జాబ్‌మేళా

అనంతపురం విద్య, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు కమలానగర్‌లోని శ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు ఓబిరెడ్డి, గజలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు సాఫ్ట్‌వేర్ కంపెనీలు మేళాలో పాల్గొంటాయన్నారు. బీటెక్, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ ఉంటుందన్నారు. వివరాలకు 90597 23829, 7569033379, 9885738299 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

హంద్రీనీవా ఎస్ఈ బాధ్యతల స్వీకరణ


ఎస్ఈకి శుభాకాంక్షలు చెబుతున్న ఇంజనీర్లు, అధికారులు

అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా ఎస్ఈగా రాజాస్వరూప్‌కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం సూపరింటెండెంట్ ఇంజనీరుగా పని చేస్తున్న ఆయన్ను ఎస్ఈగా నియమిస్తూ జలవనరుల శాఖ ప్రత్యేకప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదివరకు ఎస్ఈగా ఉన్న దేశేనాయక్ మూడు నెలల కిందట నెల్లూరుకు బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి జలవనరుల శాఖ ప్రాజెక్ట్ సీఈ నాగరాజ హంద్రీనీవా ఎస్ఈగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తూవచ్చారు. తాజాగా వచ్చిన ఉత్తర్వులతో స్థానిక హెచ్చెల్సీ కాలనీలోని హంద్రీనీవా కార్యాలయంలో రాజాస్వరూప్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఈఈలు శ్రీనివాస్‌నాయక్, వెంకటేశ్వర్లు శెట్టి, సూపరింటెండెంట్ మల్లికార్జున, ఇంజనీర్లు, అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

టీడీపీ నుంచి ఆరుగురి సస్పెన్షన్

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): శింగనమల నియోజక వర్గం పుట్లూరు మండలం కుమ్మనమల పంచాయతీకి చెందిన ఆరుగురు టీడీపీ కార్యకర్తలను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన శీలం పెద్ది రాజు, చితంబరి, మనోహర, సూరి, చిన్న పెద్దిరాజు, సురేష్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

సమస్యలను పరిష్కరిస్తున్నా

మైనార్టీ సంక్షేమశాఖ ఏడీ రామసుబ్బారెడ్డి



ఇంటర్వ్యూ

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మైనార్టీలకు సంబంధించిన అనేక సమస్యలను ఒక్కొక్కటిగా జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల సహకారంతో పరిష్కరిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమశాఖ ఏడీ రామసుబ్బారెడ్డి అన్నారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల సమస్యలను ఇప్పటికే రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లోటుపాట్లకు తావులేకుండా న్యాయం చేస్తానని పేర్కొన్నారు.

ప్రశ్న: బాలికల వసతిగృహంలో మెనూ ఎలా అమలు చేస్తున్నారు?

జవాబు: నేను మైనార్టీ వెల్ఫేర్‌కు రానంత వరకూ విద్యార్థినులకు నెల నెలా డబ్బులు ఇచ్చేవారు. పైస్థాయి అధికారులకు సమస్యను వివరించి మెనూ అమలు చేసేలా చర్యలు తీసుకున్నా.

ప్రశ్న: అనంతలో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం ఎంత వరకూ వచ్చింది..?

జవాబు: గతంలో పాఠశాల నిర్మాణానికి రూ. 17 కోట్లు విడుదలయ్యాయి. కొన్ని కారణాల వల్ల నిధులు వెనక్కి వెళ్లడంతో పనులు ఆగాయి. ప్రస్తుతం పైస్థాయి అధికారులు నివేదికలు అడగడంతో ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఎస్టిమేషన్‌లు వేస్తున్నారు. పైస్థాయి నుంచి ఏవైనా ఆదేశాలు అందితే నిర్మాణాలు చేపడతాం.

ప్రశ్న: వసతిగృహాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారా..?

జవాబు: వసతిగృహాల్లో అన్ని రకాల వసతులు కల్పించాం. చలికాలం నేపథ్యంలో బెడ్‌షీట్లు అందజేశాం. దోమల బెడద లేకుండా మెష్‌లు ఏర్పాటు చేశాం. ప్రస్తుతం భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల కోసం జిల్లా కలెక్టర్‌కు ఫైలు పంపాం.

ప్రశ్న : కదిరి రెసిడెన్షియల్ పాఠశాల ఎప్పుడు ప్రారంభిస్తారు..?

జవాబు: కదిరి రెసిడెన్షియల్ పాఠశాల గతంలోనే పూర్తయ్యింది. అయితే ప్రారంభం ఆలస్యమైంది. అందుకు సంబంధించి అనుమతులు లభించాయి. త్వరలోనే ప్రారంభిస్తాం.

ప్రశ్న : గుంతకల్లు గురుకుల పాఠశాల పరిస్థితేంటి..?

జవాబు: గుంతకల్లులో అన్ని హంగులతో పాఠశాల సిద్ధంగా ఉంది. అయితే ఉపాధ్యాయుల నియామకం గురించి రాష్ట్రస్థాయి అధికారులకు వివరించాం. అక్కడి నుంచి ఆదేశాలు వస్తే ఉపాధ్యాయులను నియమించి పాఠశాలను వినియోగంలోకి తెస్తాం.



మట్టిని తొలగించడానికి నీటి తొట్టెలో వేసిన గెనసగడ్డలు.. తరలించేందుకు కోత కోస్తున్న కూలీలు

గెనసగడ్డ సాగుతో ఆదాయం

పెట్టుబడి తక్కువ..

మందులూ అవసరం లేదు..

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో విరివిగా సాగు

లాభాల పంట

కళ్యాణదుర్గం/కుందుర్పి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం పంటలు సాగు చేయాలంటే రైతులు పెట్టుబడులకు భయపడిపోతున్నారు. కూలీల రేట్లు పెరిగిపోయాయి. విపరీతంగా రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించాల్సి ఉంటుంది. మధ్యలో తెగులు సోకితే మరింతగా పిచికారీ చేయాల్సి ఉంటుంది. అన్ని వ్యయప్రయాసలకోర్చి పంట పండిస్తే.. మార్కెట్‌లో దళారుల చేతిలో దారుణంగా మోసపోవాల్సిందే. వారు చెప్పిన ధరకే పంట విక్రయించాల్సిన దుస్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. వీటన్నింటితో విసిగిపోయిన కళ్యాణదుర్గం నియోజకవర్గ రైతులు గెనసగడ్డ సాగు వైపు మొగ్గు చూపారు. ఎకరాకు కేవలం రూ.5 వేలు పెట్టుబడి చాలు. రసాయన ఎరువులు, పురుగు మందులూ అవసరం లేదు. ఒకసారి కలుపు తొలగించుకుంటే చాలు. పంట తొలగించాక దళారుల అవసరం లేకుండా నేరుగా మార్కెట్‌కు తరలించి, రైతులే విక్రయించుకుంటున్నారు. అలా ఎకరాలో రూ.లక్ష ఆదాయం పొందుతున్నట్లు అన్నదాతలు చెబుతున్నారు. వాణిజ్య పంటలు సాగుచేసి, నష్టపోయిన తాము గెనసగడ్డ పంట పెట్టి లాభాలు చూస్తున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో 200 ఎకరాల్లో పంట సాగు చేశారు.

విత్తనం కొనాల్సిన అవసరం లేదు..

కర్ణాటక ప్రాంతంలో గెనసగడ్డ సాగు చేస్తున్నారు. పైన తీగలా పెరుగుతుంది, భూమి లోపల వేర్లలో కందలా గెనసగడ్డ అభివృద్ధి చెందుతుంది. పంట పూర్తయ్యాక తీగలను తీసుకెళ్లి, మరో పొలంలో సాగు చేసుకోవచ్చు. విత్తనాల ఖర్చులు కూడా ఉండవు. ఇలా కర్ణాటక నుంచి తీగలను తీసుకొచ్చి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పంట సాగు చేస్తున్నారు. కొద్దిపాటి నీరు చాలు. డ్రిప్పు సౌకర్యంతో సులభంగా పంటను సాగు చేసుకోవచ్చు. ఏ మాత్రం మందులు పిచికారీ చేయాల్సిన అవసరం లేదు. ఒకసారి కలుపు తొలగించుకుంటే చాలు. మూడు నెలల్లో పంట దిగుబడి వస్తుంది. ఒక్కో రైతు 4 నుంచి 5 ఎకరాల దాకా సాగు చేస్తున్నారు.

దళారుల బెడద అసలే లేదు..


పంట ఒకేసారి కోతకు వస్తుంది. రైతులే స్వయంగా 30 నుంచి 40 కేజీల వరకు వరకు బస్తాల్లో ప్యాక్ చేస్తారు. బెంగళూరు మార్కెట్‌కు సొంతంగా వాహనాలను ఏర్పాటు చేసుకుని, తరలిస్తున్నారు. దీంతో దళారుల బెడద అసలే ఉండదని రైతులు చెబుతున్నారు. ఆరోజు మార్కెట్ రేటును బట్టి విక్రయిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. 30 కిలోల ప్యాకెట్లలో ప్యాక్ చేసి, బెంగళూరు మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఎకరాకు వంద ప్యాకెట్ల వరకు దిగుబడి వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. మార్కెట్‌లో ప్యాకెట్ రూ.వెయ్యికిపైగానే ధరతో అమ్ముడుపోతోంది. దీంతో పెట్టుబడి రూ.5 వేలుపోను ఎకరాలో రూ.లక్ష వరకు ఆదాయం వస్తున్నట్లు అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

4 ఎకరాల్లో రూ.4 లక్షలు వచ్చింది



నాకున్న నాలుగెకరాల్లో గెనసగడ్డ సాగు చేశా. పంట కోసి, బెంగళూరు మార్కెట్‌కు తీసుకెళ్లి, విక్రయించా. రూ.4లక్షల వరకు ఆదాయం వచ్చింది. మరో మూడెకరాల్లో పంట సాగులో ఉంది. త్వరలోనే ఆ పంట కూడా కోతకు వస్తుంది. ఇన్నేళ్లపాటు వాణిజ్య పంటలు సాగుచేసి నష్టపోయాం, అప్పులపాలయ్యాం. గెనసగడ్డ సాగుతో లాభాలు గడిస్తున్నాం.

– శివన్న, కరిగానిపల్లి, కుందుర్పి మండలం


పచ్చదనంతో కళకళలాడుతున్న గెనసగడ్డ పంట

భూమికీ మేలు..

ఇన్నాళ్లపాటు వాణిజ్య పంటలు సాగు చేసి రసాయన ఎరువులు, పురుగు మందులు ఇష్టానుసారంగా పిచికారీ చేయడంతో భూసారం దెబ్బతింటోంది. ఏ పంట కూడా చేతికి అందే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో గెనసగడ్డ వైపు రైతులు మళ్లారు. ఒక్కసారి కూడా మందు పిచికారీ చేయాల్సిన అవసరం లేకపోవడంతో భూమి ఏ మాత్రం కలుషితం కావట్లేదు. సారవంతమవుతోంది కూడా. కూలీల అవసరం కూడా లేదు.

గెనసగడ్డ సాగు ఎంతో మేలు



వాణిజ్య పంటలు సాగు చేసి, నష్టపోయాం. 3 ఎకరాల్లో గెనసగడ్డ సాగు చేశా. దిగుబడి ఆశాజనకంగా ఉంది. మరో పది రోజుల్లో కోతకు వస్తుంది. అప్పుల నుంచి ఉపశమనం దక్కే అవకాశం ఉంది.

–ఈరన్న, కరిగానిపల్లి, కుందుర్పి మండలం

11 మద్యం దుకాణాలకు

63 దరఖాస్తులు

రేపు జడ్పీ సమావేశపు హాల్‌లో లాటరీ

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మద్యం దుకాణాలకు గీత కులస్తుల దరఖాస్తు గడువు శనివారం ముగిసింది. ఇదివరకు ఈ ఏడాది జనవరి 27వతేదీ నుంచి ఈనెల 5వతేదీ వరకు గడువు ఇచ్చారు. అప్పటి దాకా ఎవరు దరఖాస్తు చేసుకోకపోవడంతో శనివారం వరకు గడువు పొడిగించారు. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు జిల్లాలోని 11 మద్యం షాపులకు 63 మంది గీత కులస్తులు దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 10న ఉదయం 9 గంటలకు జడ్పీ సమావేశపు హాల్‌లో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో లాటరీ తీస్తామని అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

దరఖాస్తుల దాఖలు ఇలా..

జిల్లాలో 14 మద్య దుకాణాలను గీత కులస్తులకు కేటాయించారు. అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో 11 మంది దరఖాస్తు చేసుకున్నారు. గుంతకల్లు మున్సిపాలిటీలో 18 మంది, తాడిపత్రి మున్సిపాలిటీలో 1, రాయదుర్గం మున్సిపాలిటీలో 1, కంబదూరు మండలంలో 1, గుమ్మఘట్ట 1, గుత్తి మున్సిపాలిటీ 11, గుంతకల్లు రూరల్ మండలంలో 4, బెళుగుప్ప మండలం 10, రాప్తాడు మండలం 2, కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో 3 దరఖాస్తులు వచ్చాయి. డి.హీరేహాళ్, రాయదుర్గం రూరల్ మండలం, గుత్తి రూరల్ మండలాల్లో ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాలేదు.

నాలుగు చోట్ల ఒక్కొక్కటే

మద్యం దుకాణాల లైసెన్స్ ఫీజులో గీత కులస్తులకు 50 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించింది. ఈ నేపథ్యంలో తాడిపత్రి, రాయదుర్గం మున్సిపాలిటీలు, కంబదూరు, గుమ్మఘట్ట మండలాల్లో ఒక్కో దుకాణానికి ఒక్క దరఖాస్తు మాత్రమే రావడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు రాజకీయ నేతల ప్రోద్బలంతోనే ఈ వ్యవహారం నడిచిందన్న వాదనలు వినిపిస్తున్నాయి. మద్యం దుకాణానికి ఒక్క దరఖాస్తు వేసిన వారి పేరుపై లాటరీ తీసి నిబంధనల మేరకు అన్ని సవ్యంగా ఉంటే వారికే దుకాణాన్ని కేటాయిస్తామని ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు.




ఆదిమూర్తినగర్‌లో మూతపడిన ఎస్సీ బాలుర వసతి గృహం

ఆదిమూర్తినగర్‌లోని దివ్యశ్రీ ఆస్పత్రి ఎదురుగా మరో చిన్నపిల్లల ఎస్సీ వసతి గృహం ఉంది. అరెకరాలో విశాలమైన భవనాన్ని ఏర్పాటు చేశారు. 400 మందికిపైగా విద్యార్థులు వసతి పొందేలా నిర్మించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న సమయంలో రెండు వసతిగృహాలను ఆ భవనంలోనే నిర్వహించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. రాను రాను రాష్ట్రశాఖ నుంచి మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన నిధులు రాకపోవడం, చేతినుంచి ఖర్చులు పెట్టుకోలేక వార్డెన్లు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఆ శాఖ అధికారులు.. వసతిగృహాన్ని ఐదేళ్ల క్రితం మూత వేశారు.

శిథిలావస్థలో సంక్షేమ వసతి గృహాలు

నిర్వహణకు నిధులు కరువు

కొత్తగా కట్టాలంటే రూ.కోట్లు కావాలి..

మూత వేసిన అధికారులు

అద్దె భవనాల్లో హాస్టళ్లు

పాతబడితే మూతే..!



అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భవనాలున్నా.. ప్రైవేటు వాటిలో రూ.లక్షల్లో అద్దెలు చెల్లించి వసతిగృహాలు నిర్వహించాల్సిన దుస్థితిని సంక్షేమ శాఖలు ఎదుర్కొంటున్నాయి. ఎకరాల్లో భూములు... విశాలమైన భవంతులు ఉన్నా ఆలనాపాలనా కరువవడంతో నిరుపయోగంగా మారిపోయాయి. పైస్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలియజేస్తున్నా... అంచనాలు సిద్ధం చేసి పంపుతున్నా.. స్పందన కరువైందని జిల్లా యంత్రాంగం పేర్కొంటుండటం గమనార్హం. ఆ భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలంటే రూ.కోట్లలో ఖర్చవుతుండటం, గత ప్రభుత్వాల నుంచి ఆ మేరకు స్పందన లేకపోవడంతో ఆయా సంక్షేమశాఖల రాష్ట్ర అధికారులు సైతం మిన్నకుండిపోతున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ప్రతి నెలా ఒక్కో హాస్టల్‌కు రూ.40 వేల నుంచి రూ.60 వేలకుపైగా అద్దెలు చెల్లిస్తూ ప్రైవేటు భవనాల్లో వసతిగృహాలు నిర్వహిస్తున్నారు. ఇలా జిల్లావ్యాప్తంగా బీసీ, ఎస్సీ ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు పదుల సంఖ్యలోనే మూతపడినట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ భవనాలు ఉండి కూడా.. వాటిని వినియోగంలోకి తీసుకురాలేక అద్దె భవనాల్లో ఉండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కూటమి ప్రభుత్వంలోనైనా మూతపడిన ఆయా వసతిగృహాలకు మోక్షం కలుగుతుందో.. లేదో.. చూడాలి.

ఏళ్లుగా నిరుపయోగం...

బీసీ, ఎస్సీ సంక్షేమశాఖల పరిధిలోని పలు వసతి గృహాలు ఏళ్లుగా నిరుపయోగంగా మారాయి. ఆ భవంతుల పునఃనిర్మాణాలకు రూపాయి కూడా నిధులు రాకపోవడంతో శిథిలమైన వసతిగృహాల్లో ఉండలేక... ప్రైవేటు భవనాల్లోకి మార్చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ సంక్షేమశాఖ కార్యాలయం వెనుకవైపునున్న బాయ్స్ కాలేజీ హాస్టల్ ఐదేళ్ల క్రితం శిథిలం కావడంతో మూత వేశారు. నగర నడిబొడ్డున అదికూడా ఎకరా స్థలం... విశాలమైన భవనాన్ని అభివృద్ధి చేయలేక మూతవేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ వసతిగృహంలో 8 గదులు, లైబ్రరీ రూమ్, రీడింగ్ రూమ్, వంటశాల, డైనింగ్ హాల్, వార్డెన్ అధికారి గదితో పాటు... విశాలమైన పరిసరాలు ఉన్నాయి. ఇందులో 300 మందికిపైగానే విద్యార్థులు వసతిపొందే వెసులుబాటు ఉండేది. ఆలనాపాలనా కరువవడంతో అధికారులు మూతవేశారు.

☛ కణేకల్లులోని బాలికల వసతిగృహాన్ని నాలుగేళ్ల క్రితం మూతవేశారు. గతంలో మెయింటెనెన్స్ ఫండ్ కోసం రాష్ట్రశాఖకు జిల్లా అధికారులు కుప్పలుతెప్పలుగా నివేదికలు పంపినా... చెత్తబుట్టకు పరిమితమయ్యాయనడంలో సందేహం లేదు. ఆ క్రమంలోనే ఆ వసతిగృహాన్ని మూతవేసి అందులో ఉన్న విద్యార్థినులను స్థానికంగా పలు బీసీ, ఎస్సీ, మోడల్ స్కూళ్లకు పంపినట్లు తెలుస్తోంది. ఈ వసతిగృహం దాదాపు అరెకరం విస్తీర్ణంలో ఉంది. విద్యార్థుల వసతి కోసం 9 గదులు, వంటశాల, డైనింగ్, రీడింగ్ రూములు మరో నాలుగు గదులు నిర్మించారు. పైకప్పు పెచ్చులూడటం, వర్షాలు కురిసిన సమయం లో నీరు వసతిగృహంలోకి ఉబ్బిపడుతుండటంతో ఆ శాఖ అధికారులు మూతేశారు.

☛ గుత్తిలో ఆరేళ్ల కిందట రెండు బాలుర వసతి గృహాలను మూతేశారు. మూడేళ్ల కిందట బాలికల కాలేజీ వసతిగృహం పూర్తిగా శిథిలమవడంతో క్లోజ్ చేశారు. గుత్తి నడిబొడ్డున ఉన్న ఆ వసతిగృహం ఆలనాపాలనా కరువవడంతో మూతేశారు. అందులో ఉన్న విద్యార్థినులను పలు వసతిగృహాల్లోకి పంపినట్లు తెలిసింది. ఈ వసతిగృహం దాదాపు అరెకరం విస్తీర్ణంలో ఉంది. 7 వసతి గదులు, విశాలమైన పరిసరాలతో ఏర్పాటైన వసతిగృహం మూతపడింది.

☛ మరూరులోని బీసీ వసతిగృహం ఆరేళ్ల కిందట విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని మూతేశారు. దీంతో ఆ భవనం శిథిలావస్థకు చేరిపోయింది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో... ఆ ప్రాంత ప్రజల నుంచి హాస్టల్‌ను పునఃనిర్మించాలని డిమాండ్ వస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ☛ యాడికిలోని బీసీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరుకుంది. ఐదేళ్ల క్రితం భవనం శిథిలావస్థకు చేరుకున్నపుడు మరమ్మతులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంతో మూత వేయాల్సి వచ్చింది.

☛ గుత్తిలోని మరో బాలికల వసతిగృహం మూతపడింది. ఆ హాస్టల్‌ను తెరవాలని సమీప ప్రాంత ప్రజల నుంచి ఒత్తిళ్లు వస్తున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని రాష్ట్రసాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు శూన్యమనే చెప్పాలి.

రూ.కోట్లల్లో ఖర్చవుతుండటమే కారణం

బీసీ, ఎస్సీ సంక్షేమశాఖల పరిధిలో మూతపడిన ప్రభుత్వ భవనాలకు మరమ్మతులు చేయాలన్నా, వాటిని పడగొట్టి కొత్తవి నిర్మించాలన్నా రూ.కోట్లల్లో ఖర్చవుతుండటంతోనే రాష్ట్ర అధికారులు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. జిల్లా కేంద్రంలోని రెండు ఎస్సీ వసతిగృహాలకు మరమ్మతులు చేయాలన్నా, కొత్తవి నిర్మించాలన్నా రూ.5 కోట్ల వరకూ ఖర్చయ్యే అవకాశం ఉందని ఆ శాఖ అధికారులే పేర్కొంటున్నారు. ఈ లెక్కన గుత్తి, కణేకల్లులోని వసతిగృహాలకు సైతం పూర్వవైభవం తీసుకురావాలంటే రూ. 2 కోట్ల వరకూ ఖర్చవుతుందని తెలుస్తోంది. మరూరు, యాడికి, గుత్తిలోని బీసీ వసతిగృహాలకు మరమ్మతులు చేయాలంటే రూ.5 కోట్ల వరకూ వెచ్చించాల్సిన ఉందట. అంతమొత్తంలో నిధులు ప్రభుత్వం నుంచి రాబట్టే సాహసాన్ని ఆ శాఖ రాష్ట్ర అధికారులు చేయలేకపోతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో... శిథిలమైన భవనాలు మూతవేసి విద్యార్థులను అడ్జస్ట్‌మెంట్‌తో సరిపెడుతున్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే... వారి కోసం ప్రైవేటు భవనాలను అద్దెకు తీసుకుంటున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.


ఎస్సీ సంక్షేమ శాఖ వెనక వైపు మూత పడిన ఎస్సీ బాలుర వసతి గృహం

స్టాంపు వెండర్ల

రూ.100 స్టాంపు రూ.200కు విక్రయం

నాన్ జ్యుడీషియల్ స్టాంపుల కొరత

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కనిపించని స్టాంపులు

మాయాజాలం..!



అనంతపురం క్రైం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): నాన్ జ్యుడీషియల్ స్టాంపులకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. రూ.100 స్టాంపును రూ.200కు విక్రయిస్తున్నారు. మరికొన్ని చోట్ల అది ఇంకా పైచిలుకే పలుకుతోంది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ పరిధిలో స్టాంపు వెండర్లు మాయాజాలం చేస్తున్నారు. ఈ స్టాంపులున్నా ఎక్కువ మంది నాన్ జ్యుడీషియల్ స్టాంపుల వైపే మొగ్గు చూపుతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ స్టాంపుల విధానం అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి నాన్ జ్యుడీషియల్ స్టాంపులను పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నాన్ జ్యుడీషియల్ స్టాంపులు దొరకడం లేదు. బయట మాత్రం రెట్టింపు ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. విషయం తెలిసినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. కొందరు పాత తేదీల కోసం ఈ స్టాంపులను రహస్యంగా ఉంచుకుంటారు. అవసరమైన వారికి రూ.వేలల్లో చెప్పి అమ్మేస్తుంటారు. అందుకే ఈ స్టాంపులకు మరింత డిమాండ్ ఉంటుంది.

నెలన్నరలో రూ.40 లక్షల స్టాంపులు...

రెండు నెలల క్రితం సుమారు రూ.40 లక్షల విలువైన రూ.50 ముఖ విలువ, రూ.100 ముఖ విలువ కలిగిన స్టాంపులు వచ్చాయి. జిల్లాలోని 12 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వాటిని పంపించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న స్టాంప్ వెండర్లకు అందజేశారు. నెలన్నర వ్యవధిలోనే అవన్నీ పూర్తయ్యాయని చెబుతున్నారు. ఏ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోనూ రూ.50, రూ.100 స్టాంపులు దొరకడం లేదు. కేవలం స్టాంపు వెండర్ల వద్ద మాత్రమే ఉంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా స్టాంపుల కోసం వెళ్తే రూ.50 స్టాంపులు రూ.100కు, రూ.100 స్టాంపులు రూ.200కు విక్రయిస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సమీపాల్లోనే ఇలా అమ్ముతున్నా పట్టించుకునే దిక్కు లేదు. ఇంకా రూ.10, రూ.20 ముఖ విలువ కలిగిన స్టాంపులు రానే లేదు. మరోసారి ఇండెంట్ పంపినట్లు చెబుతున్నారు. మరోసారి స్టాంపులు రావడానికి ఇంకా వారం నుంచి పది రోజుల సమయం పట్టే అవకాశముంది.

స్టాంపువెండర్ల ఇష్టారాజ్యం

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ-స్టాంపుల మీదే ఆధారపడాల్సి వచ్చేది. నాన్ జ్యుడీషియల్ స్టాంపులు ఉండేవి కావు. గతంలో నాన్ జ్యుడీషియల్ స్టాంపులు లభ్యమైనంత కాలం స్టాంపు వెండర్లదే హవా. కొంతకాలం క్రితం వరకు డాక్యుమెంట్ల కోసం స్టాంపులను ఉపయోగించేవారు. వీటికి భారీగానే వసూలు చేసేవారు. ఇప్పుడు కూడా అదే క్రమంలో స్టాంపు వెండర్లు నాన్ జ్యుడీషియల్ స్టాంపులను వాడేస్తున్నారు. అధిక ధరలకు విక్రయించేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లేవనే సాకుతో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. స్టాకు రాగానే ఎక్కువ స్టాంపులు తమకే అందేలా వ్యవహారం నడుపుతారు. అందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ముడుపులు అప్పగించి సొంతం చేసుకుంటున్నారని సమాచారం. త్వరలో రానున్న స్టాంపుల విషయంలోనైనా అధికారులు జాగ్రత్తలు తీసుకోకపోతే అధిక భాగం స్టాంపు వెండర్ల చేతిలోకి వెళ్లడం ఖాయం.


రామ్‌నగర్‌లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

నేటి ప్రముఖులు

పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాలమ్...

బాబా ఆమ్టే (వర్ధంతి)



ప్రముఖ సంఘసేవకులు 'పద్మ విభూషణ్ గ్రహీత బాబా ఆమ్టే 1914 డిసెంబరు 26న మహారాష్ట్రలోని హింగన్‌ఘాట్‌లో జన్మించారు. అసలుపేరు మురళీధర్ దేవిదాస్ ఆమ్టే. ఉన్నత కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాలకోసం జీవితాంతం కృషి సల్పారు. కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారారు. చంద్రాపూర్ జిల్లాలో 'ఆనంద్‌వన్' ఆశ్రమాన్ని స్థాపించి అక్కడే జీవితాన్ని గడిపారు. క్విట్ ఇండియా, నర్మదా బచావో ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించారు. పద్మశ్రీ, రామన్ మెగసెసె, గాంధీ పీస్ ప్రైజ్, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల అవార్డు సహా అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు పొందారు. 2008 ఫిబ్రవరి 9న కన్నుమూశారు.

యోశినోరి ఓశుమి (పుట్టినరోజు)



యోశినోరి ఓశుమి 1945 ఫిబ్రవరి 9న జపాన్ దేశంలో జన్మించారు. జీవకోశ శాస్త్రవేత్త. పరిశోధనలు, ఆవిష్కారాలకు పేరొందిన టోక్యో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రొఫెసర్. ప్రత్యేకించి ఆటోఫాగిలో పేరొందారు. 2016లో నోబెల్ పురస్కారం అందుకున్నారు. జపాన్‌కు చెందిన 25వ నోబెల్ పురస్కార గ్రహీత. క్యోటో ప్రైజ్, బ్రేక్ థ్రూ ప్రైజ్ తదితర పురస్కారాలు అందుకున్నారు.

పేకాటకు చెక్ పెట్టండి

- నిరంతరం నిఘా ఉండాలి
- నేర సమీక్షలో ఎస్పీ వి.రత్న



పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): పేకాటకు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ రత్న పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో ఆమె మాట్లాడుతూ గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ, పోక్సో, మర్డర్, చోరీ కేసుల గురించి ఆరాతీశారు. అరెస్టయిన నిందితులపై త్వరగా చార్జ్‌షీట్ వేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు వాహనాల తనిఖీ ఉండాలని, బోర్డర్ చెక్‌పోస్టులలో నిరంతర నిఘా ఉంచి, పక్కరాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మహిళపై అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, రాజకీయ సమస్యలు వంటివాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఈసాక్షి యాప్, డీజీలాకర్ యాప్ గురించి అధికారులకు వివరించారు. డ్రోన్, సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచి ఎక్కడికక్కడ సమస్యలు తెలుసుకోవాలన్నారు. పేకాట, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివాటిపై ప్రత్యేక నిఘా ఉంచి వాటికి అడ్డుకట్టవేయాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ, గ్రామాలను సందర్శించి అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆరాతీసి నేరాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీలు విజయ్‌కుమార్, మహేష్, హేమంత్‌కుమార్, ఆదినారాయణ, ఎస్బీ సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, డీసీఆర్బీ సీఐ శ్రీనివాసులు, సైబర్ సెల్ సీఐ తిమ్మారెడ్డి, ఎస్బీ ఎస్సై ప్రదీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



పాల్గొన్న పోలీసు అధికారులు

ఢిల్లీలో గెలుపుపై బీజేపీ సంబరాలు

» డీకే శివకుమార్ గ్యారెంటీలు ఢిల్లీలో తుస్సు - ప్రతిపక్షనేత అశోక్



అంబేడ్కర్ సర్కిల్లో విజయోత్సవంలో బీజేపీ కార్యకర్తలు



సిరుగుప్పలో మిఠాయి ఇస్తున్న యువమోర్చా అధ్యక్షుడు సిద్దప్ప

బెంగళూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో అనూహ్యమైన విజయం సాధించడంపై రాష్ట్ర బీజేపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ కార్యాలయం వద్ద శనివారం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఢిల్లీలో 70 స్థానాలకుగాను 48మంది ఎమ్మెల్యేలు గెలుపు సాధించడంపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు విజయేంద్ర సంతోషం వ్యక్తం చేశారు. 27ఏళ్ల తర్వాత దేశరాజధాని ప్రజలు కమలదళానికి పట్టం కట్టారన్నారు. విజయేంద్రకు పరిషత్ ప్రతిపక్ష నేత చలవాది నారాయణస్వామి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా విజయేంద్ర మాట్లాడుతూ దేశ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పట్ల విశ్వాసంతో ఉన్నారన్నారు. ఆప్ అవినీతికి వ్యతిరేకమని రాజకీయాల్లోకి వచ్చి లిక్కర్‌లో దోచుకునేందుకు ప్రయత్నించి సీఎం హోదాలో కేజ్రీవాల్ జైలుపాలయ్యారన్నారు. ఆప్ పట్ల ఢిల్లీ ప్రజలు విశ్వాసం చూపలేదన్నారు. ఇదే సందర్భంగా ప్రతిపక్షనేత అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర డీసీఎం డీకే శివకుమార్ ఢిల్లీలో గ్యారెంటీలు ప్రకటించారని, రాజధాని ప్రజలు గ్యారెంటీల హామీలను తుస్సుమనిపించారన్నారు. ఒకప్పుడు కేజ్రీవాల్ చిన్న ఇంట్లో సాధారణ కారులో తిరిగారని ప్రస్తుతం కోట్లాది విలువైన నివాసాలు, కార్లలో లగ్జరీగా గడుపుతున్నారన్నారు. అవినీతికి వ్యతిరేకం అంటూ రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి హోదాలో జైలుపాలయ్యారన్నారు. దేశ రాజధాని ప్రజలు ప్రధాని నరేంద్రమోదీ పట్ల అభిమానం, విశ్వాసం చూపారన్నారు. సంబరాలలో సీటీ రవి, ఎంపీ పీసీ మోహన్, ఎమ్మెల్యేలు విశ్వనాథ్, మునిరత్నతో పాటు పలువురు పాల్గొన్నారు. మైసూరు ఎంపీ యదువీర్ స్పందిస్తూ రాజధానిలో బీజేపీ విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలన్నారు. కాగా బెళగావి, బాగల్కోటె, కొప్పళ, మంగళూరు, ఉడుపి, చిక్కమగళూరు, మండ్య సహా అన్ని జిల్లా కేంద్రాలలోనూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

కంప్లి, సిరుగుప్పలో బీజేపీ సంబరాలు

కంప్లి/సిరుగుప్ప: ఢిల్లీలో బీజేపీ గెలుపుతో పట్టణంలో శనివారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అంబేడ్కర్ సర్కిల్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు సిడి మహదేవ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే బీజేపీ విజయానికి కారణమయ్యాయన్నారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. హళ్ళి వీరేష్, బ్రహ్మయ్య డాక్టర్ బాబు, నాగేంద్ర, వెంకటరమణ, చెన్నప్ప, దేవేంద్ర, విద్యాధర్, హగరి పంపాపతి, చంద్రశేఖర్ గౌడ, రాము, కాటంరాజు, ఆంజనేయ, బీజేపీ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సిరుగుప్పలో ఢిల్లీలో బీజేపీ భారీ మెజార్టీతో గెలుపొందడంపై బీజేపీ జిల్లా యువమోర్చా సంబరాలు చేసుకున్నారు. అధ్యక్షుడు ఎంఎస్ సిద్దప్ప ఆధ్వర్యంలో కార్యకర్తలు గాంధీ సర్కిల్‌లో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ తాలుకా అధ్యక్షుడు మల్లికార్జున స్వామి, ప్రధానకార్యదర్శి బెలగల్ బసవరాజు, నటరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరమాణుశక్తి, ఇంధన పరివర్తనపై చర్చాగోష్ఠి



పుస్తకావిష్కరణలో వివిధ విభాగాల ప్రముఖులు

బెంగళూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నగరంలోని రామయ్య యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ ఆధ్వర్యంలో శనివారం పరమాణుశక్తి, దేశ ఇంధన పరివర్తన అనే అంశంపై ప్రత్యేక చర్చాగోష్ఠి నిర్వహించింది. ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ డాక్టర్ రవికుమార్, ప్రొసిమ్ ఆర్‌అండ్‌డి ఎండీ డాక్టర్ ఎస్ శ్యామసుందర్‌లు ప్రసంగించారు. అటామిక్ ఎనర్జీ శాఖ న్యూక్లియర్ కంట్రోల్స్ అండ్ ప్లానింగ్ వింగ్ శాఖాధిపతిగా డాక్టర్ ఏ.కే.నాయక్ ప్రధాన ప్రసంగం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థలో పరమాణు శక్తిరంగంలో 35 ట్రిలియన్ డాలర్లు సాధించే అవకాశం ఉందన్నారు. ఇదే సందర్భంగా రేడియేషన్ భయం అనే అంశంపై కన్నడ అనువాద పుస్తకాన్ని విడుదల చేశారు. అంతరిక్ష, డిఫెన్స్ విభాగాలలో న్యూక్లియర్ ప్రాధాన్యతను ఆర్‌యూఏఎస్ ప్రొ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ గోవింద్ ఆర్ వివరించారు. వీసీ డాక్టర్ కులదీప్‌కుమార్ రైనా, డాక్టర్ అనంత్ ఎస్ అయ్యంగార్‌లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కర్ణాటక బోర్డర్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కార్యదర్శి ప్రకాశ్ మట్టిహళ్ళి, ప్రొ-వీసీ రీసెర్చ్ గోవింద్ ఆర్ కదంబి, అదమ్య చేతన ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తేజస్విని అనంతకుమార్, ఇండియన్ ఎనర్జీ నెట్‌వర్క్‌కు చెందిన ఉమేశ్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని హోర్డింగులకు అడ్డుకట్ట ఏదీ...?



రోడ్డుకు అడ్డంగా వెలసిన హోర్డింగ్ స్తంభం ఇలా

దొమ్మసంద్ర, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): అనుమతిలేని హోర్డింగ్‌లు మళ్లీ తలెత్తుతున్నాయి. ప్రజాపనులశాఖగానీ, కర్ణాటక రహదారి అభివృద్ధి మండలిగానీ స్పందించడం లేదు. కొంతమంది రాజకీయనాయకుల ప్రభావంతోనే ఇలా అవుతోందనే ఆరోపణలు ఉన్నాయి. భారీ హోర్డింగ్‌లను ఎటువంటి సురక్షతా చర్యలు చేకుండా అమరుస్తున్నారు. వీటిని తొలగించాల్సిన అధికారులు స్పందించడం లేదు. ఇటీవల బీఎంఆర్‌సీఎల్, కేఆర్‌డీసీఎల్ అధికారులు బన్నేరుఘట్ట రోడ్డు నుంచి జిగణి, సర్జాపుర, గుంజూరు, కాడుగూడి మార్గాలలోనూ, హోస్కోటె రోడ్డులోని కాటంనల్లూరు గేట్ వరకు తొలగించారు. అయితే స్థానిక నాయకుల ఒత్తిడికి తలొగ్గి గ్యాంట్రి బోర్డుల (ఏకస్తంభంపై అమర్చేవి) ను పూర్తిగా తొలగించకుండా వదిలేశారు. కొన్నిరోజులకే వీటికి సంబంధించి కోర్టు నుంచి స్టే పొందినట్టు వాటిపై ఓఎస్ నెంబరు నమోదు చేశారు. ఇది అధికారులకు సవాల్‌గా మారింది. సాధారణంగా వీటి ఏర్పాటుకు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. అయితే అనుమతి లేకుండా ఏర్పాటు చేయడం ద్వారా మాఫియా ఉన్నట్టు తెలుస్తోంది. ఇలాంటి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

యువత చదువుపై దృష్టి సారించాలి



అవగాహన కార్యక్రమంలో ఆర్ నవ్య, ఎస్‌ఐ సునిల్ తదితరులు

బంగారపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఇటీవలికాలంలో సోషల్‌మీడియా ప్రభావం పెరిగిందని, యువత కూడా ఎక్కువ ఆసక్తి చూపుతోందని అంతకంటే ప్రధానంగా చదువుపై దృష్టి సారించాలని కోలారులోని సంగమ నమ్మ క్లినిక్ కౌన్సెలర్ ఆర్ నవ్య సూచించారు. బెంగళూరు కేఆర్‌పురంలోని ఎస్ఈఏ సైన్స్, కామర్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల సోషల్‌వర్క్ విభాగం సహకారంతో పీయూ కళాశాలలో యువతపై సోషల్‌మీడియా ప్రభావం అనే అంశంపై జాగృతి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గతంతో పోలిస్తే ఇటీవలి కాలంలో సోషల్‌మీడియా ఎంతో పెరిగిందన్నారు. సాంకేతికత మరింత అందుబాటులోకి రావడంతో 11ఏళ్లలోపు వారు కూడా ఇంటర్నెట్, సోషల్‌మీడియాపై అవగాహన కలిగారని, ఒక వ్యక్తి సగటున 25శాతం సమయం ఆన్‌లైన్ బ్లాగ్‌లు, సోషల్‌మీడియా వేదికల్లో ఉంటున్నారన్నారు. సాంకేతిక పురోగతి మంచిదే అయినా దీని వినియోగం సక్రమంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. స్మార్ట్‌ఫోన్ ప్రయోజనాలను దుర్వినియోగం చేసుకోరాదని, అలాగే విద్యపట్ల నిర్లక్ష్యం చేయకుండా చక్కగా చదువుకుని ప్రయోజకులు కావాలన్నారు. రూరల్ ఎస్సై సునిల్ ఐరోడగి, పీయూ కళాశాల ప్రిన్సిపాల్ మాలిని, లెక్చరర్ జయశ్రీ, ఎస్ఈఏ కళాశాల సోషల్‌వర్క్ లెక్చరర్ శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎల్‌సీ విద్యార్థులకు మార్గదర్శకం

బాగేపల్లి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎస్ఎల్‌సిలో మెరుగైన మార్కులు సాధించేందుకు తాలూకాలోని ఘంటం వారిపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఎలాంటి పద్ధతులు పాటించాలనే అంశంపై ఉపాధ్యాయులు సలహా, సూచనలు చేశారు. టైంటేబుల్ ఇప్పటికే సిద్ధం కావడంతో ఎలాంటి నియమావళి పాటించాలనే అంశాలపై చర్చించారు. ప్రధానోపాధ్యాయురాలు రామ సుబ్బమ్మ మాట్లాడుతూ ప్రిపరేటరీ పరీక్షలు, ఫైనల్స్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించేందుకు ఏఏ సబ్జెక్టులకు ఎలా ప్రిపేర్ కావాలనేది సూచించారు. ప్రత్యేకించి గణితం, సైన్సు సబ్జెక్టులపై ఒత్తిడి పెట్టుకోవద్దన్నారు. ప్రతి విద్యార్థికి ఎస్ఎస్ఎల్‌సీ కీలకం కావడంతో సాధ్యమైన మేరకు మెరుగైన మార్కులు సాధించేందుకు చక్కగా కష్టపడి చదవాలని సూచించారు. సమావేశంలో సీఎన్ నారాయణ స్వామి, ఉపాధ్యాయులు ఆంజనేయరెడ్డి, ఎల్ రవి, ఎన్ఎన్ సంధ్యా, నారాయణ స్వామి, చంద్రశేఖర్, వరలక్ష్మి, ఉషా తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నిక

శిడ్లఘట్ట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని యువ కాంగ్రెస్ విభాగాలకు అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దర్శన్‌రాజ్ (1860), నరేంద్ర (1378) పోటీ చేయగా 482 ఓట్ల ఆధిక్యంతో దర్శన్‌రాజ్ గెలుపొందారు. చిలకలనేర్పు బ్లాక్ యువ కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో రవిచంద్రకు 874 ఓట్లు, మధుసూదన్‌కు 651 ఓట్లు దక్కాయి. ఇలా 223 ఓట్ల ఆధిక్యంతో రవిచంద్ర విజయం సాధించారు. శిడ్లఘట్ట బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా రాకేశ్ ఎన్నికయ్యారు. రాకేశ్‌కు 1046 ఓట్లు లభించాయి. వివిధ విభాగాల బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుల విజయానికి కారకులైన నాయకులు, కార్య కర్తలను అభినందించారు.



నమో నారసింహా..!

ఖాద్రీశుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

కదిరి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మాఘమాసం శనివారం సందర్భంగా పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే క్యూలైన్లలో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి శుక్రవారం రాత్రే ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద మహిళలు దీపాలు వెలిగించారు.

గ్రేట్ లర్నింగ్ ద్వారా నైపుణ్యతకు ప్రాధాన్యం

బెంగళూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): వృత్తిపరమైన అనుభవం, నైపుణ్యాభివృద్ధి రంగంలో ప్రముఖ సంస్థగా కొనసాగుతున్న గ్రేట్ లర్నింగ్ సంస్థ ఏఐ మెంటార్, ఏఐ టీచర్ అనే రెండు వినూత్నమైన ఆవిష్కరణలను విడుదల చేసింది. రెండు విభాగాల ద్వారా డిజిటల్ నైపుణ్య అనుభవాన్ని మార్పు చేయదలిచింది. ఏఐ మెంటార్ ద్వారా డిజిటల్ రంగంలో 24/7 పద్ధతిన సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుంటుంది. ప్రాజెక్టులలో పనిచేసేవారికి మార్గదర్శకాలను ఇవ్వనుంది. కోడింగ్ చేసేవారికి తదుపరి ఎటువంటి నిర్ణయం తీసుకోవాలనేది కూడా ఏఐ మెంటార్ యాప్ ద్వారా తెలుసుకునేందుకు వీలుంది. 4లక్షలకుపైగా కోడింగ్ మార్గాలను ఏఐమెంటార్ ఇవ్వనుంది. ఏఐ టీచర్ అనేది ఒక అపూర్వమైన ఆవిష్కరణగా ఉందని గ్రేట్ లర్నింగ్ ఫౌండర్ సీఈఓ మోహన్ లఖమరాజు అభిప్రాయ పడ్డారు. 2013లో గుణాత్మకమైన శిక్షణలు, ఆన్‌లైన్ శిక్షణలను ప్రారంభించామని 2017లో ఆన్‌లైన్ ద్వారా విశ్వవ్యాప్తంగా పరిచయం చేశామన్నారు. తాజాగా ఏఐ ఆధారిత నైపుణ్య సౌలభ్యాలను తీసుకొచ్చామన్నారు. ఆధునిక సాంకేతిక విధానాలను సద్వినియోగం చేసుకునేదిశగా అడుగులు వేసినట్టు తెలిపారు. ప్రస్తుతం అత్యాధునిక సాంకేతికత ఉందని వాటిపై అవగాహన కల్పించేదిశగా సాగుతున్నామన్నారు.

నేటి నుంచి మెట్రో భారం

బెంగళూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మెట్రో ప్రయాణీకులకు సేవలు విస్తరిస్తూ సౌలభ్యాలు కల్పిస్తూనే భారీ షాక్ ఇచ్చింది. మెట్రో చార్జీలపై గరిష్ఠంగా 46శాతం పెంచారు. ఆదివారం నుంచి కొత్త చార్జీలు అమలులోకి వస్తాయని బీఎంఆర్‌సీఎల్ ప్రకటించింది. కనీసం 10 రూపాయల నుంచి 90 రూపాయల దాకా పెరిగింది. 2017లో 10-15శాతం దాకా మెట్రో చార్జీలు పెంచారు. అప్పటి నుంచి పలుమార్లు చార్జీలు పెంచే ప్రస్తావన వచ్చినా వ్యతిరేకత రావడం కేంద్ర ప్రభుత్వం బ్రేక్ పెట్టింది. ప్రస్తుతం చార్జీలు పెంచుతూ నిర్ణయం తీసు కున్నారు. ప్రత్యేకమైన రోజులు, పీక్ అవర్స్‌లో డిస్కౌంట్ ఇవ్వాలని సిఫా రసు చేశారు. పెంచిన చార్జీల ప్రకారం 2 కిలోమీటర్లకు 10 రూపాయలు, 2-4 కిలోమీటర్లకు రూ.20, 4-6 కిలోమీటర్లకు రూ.30, 6-8 కిలోమీటర్లకు 40 రూ, 8-10 కిలోమీటర్లకు రూ.50, 10-15 కిలోమీటర్లకు రూ.60, 15-20కిమీ వరకు రూ.70, 20-25కిమీ వరకు రూ.90, అక్కడనుంచి 30 కిలోమీటర్ల దాకా రూ.90దాకా నిర్ధారించారు. చార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కొత్త చార్జీలు ఆదివారం ఉదయం నుంచి అమలులోకి వస్తాయని బీఎంఆర్‌సీఎల్ ప్రకటించింది.

12న చరిత్ర పరంపర మనుగడపై కార్యక్రమం

బాగేపల్లి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కర్ణాటక ఇతిహాస అకాడమీ, బాగేపల్లి తాలూకా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 12న జ్ఞానదీప్తి పాఠశాలలో చరిత్ర పరంపర మనుగడ అంశంపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్టు అకాడమీ తాలూకా అధ్యక్షుడు బీఆర్ కృష్ణ తెలిపారు. పట్టణంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చరిత్ర స్మారకాలు, ప్రాచీన వస్తువుల సంరక్షణ మన జవాబ్దారీ అన్నారు. ప్రతి అంశాన్ని ప్రభుత్వం నుంచి నిరీక్షించలేమన్నారు. చరిత్ర పరంపరను కాపాడే లక్ష్యంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

పంచాయతీల అప్‌గ్రేడేషన్‌పై అభ్యంతరం



ఈఓకు వినతి పత్రం అందజేత

దొమ్మసంద్ర, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఆనేకల్ తాలూకాలోని 19 గ్రామ పంచాయతీలలో 2011 జనాభా ప్రకారం 10వేలకంటే తక్కువ జనాభా ఉండడంతో పురసభ, నగరసభగా అప్‌గ్రేడేషన్ చేయడంపై అభ్యంతరం స్థానిక ప్రముఖులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆనేకల్ తాలూకా పంచాయతీ కార్యనిర్వహణాధికారి మంజునాథ్‌కు డాక్టర్ చిన్నప్ప వై చిక్కహాగడె, విజయ్‌కుమార్‌లు శనివారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం చిన్నప్ప మీడియాతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పదోన్నతి అంశంపై శాస్త్రీయత పాటించాల్సిన అవసరం ఉందన్నారు.

బీజేపీ వెల్డింగ్ కార్మికుల విభాగం అధ్యక్షుడిగా బాలకృష్ణ



నియామక పత్రం అందజేత

శిడ్లఘట్ట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): శిడ్లఘట్ట తాలూకా బీజేపీ వెల్డింగ్ కార్మికుల విభాగం అధ్యక్షుడిగా బాలకృష్ణ నియమితులయ్యారు. కార్మిక రాష్ట్ర సలహాసమితి కి చెందిన నీకల్‌ఆనంద్‌గౌడ నియామకపత్రాన్ని శనివారం అందజేశారు. బీజేపీలో తాలూకాలో వివిధ విభాగాలకు నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేస్తున్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణ కొనసాగుతోంది. ఈ సందర్భంగా హోబళి పట్టణ అధ్యక్షుడు నరేశ్, రాష్ట్ర కోశాధికారి మహ్మద్ అమానుల్లా, మంజుకిరణ్, చలువరాజ్, మధు, న్యాయవాది లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని పాదచారి మృతి

చింతామణి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గజానన సర్కిల్‌లోని శేఖర్ హోటల్ సమీపాన రోడ్డు డివైడర్‌ను దాటుతున్న పాదచారిని అతివేగంగా వచ్చిన ట్రాక్టర్ ఢీ కొనడంతో మృతి చెందాడు. శనివారం సాయంత్రం సుమారు 4 గంటలకు ప్రమాదం చోటు చేసుకోగా ట్రాక్టర్ ఢీ కొనగా పాదచారి కిందపడగా అతడి తలపై ట్రాక్టర్ చక్రం దూసుకెళ్లడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అంబేడ్కర్‌నగర్ నివాసి భవన నిర్మాణ కార్మికుడు అశోక్ (35) గా గుర్తించారు. ఘటనా స్థలాన్ని పట్టణ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



తుంగభద్ర నీటి మట్టం : 1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1614.70	1,588.06
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	0	0
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	7.229	177
నీటి నిల్వ (టీఎంసీలు)	47.71	9.48

నేడు కనక దుర్గమ్మ గుడి వద్ద
అండర్ పాస్ ప్రారంభం

● ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

బళ్లారి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కనకదుర్గమ్మ దేవాలయం వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ ప్రారంభానికి ఎట్టకేలకు ముహూర్తం కుదిరింది. ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు వంతెనను ప్రారంభిస్తున్నట్లు బళ్లారి నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా కనకదుర్గమ్మదేవాలయంలో పూజలు చేసి తరువాత లాంఛనంగా ఆయన వంతెనను ప్రారంభించనున్నారు. ఈదారి ప్రారంభం కోసం బీజేపీ, ఇతర మహిళ సంఘాలు ధర్నా చేశాయి. గడిచిన మూడురోజుల క్రితం బీజేపీ నాయకులు భారీ ఆందోళన చేపట్టారు. అయితే 9వ తేదీననే వంతెన ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఆయన అనుకున్నట్లుగానే ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ చేశారు.

మోసం కేసులో ముగ్గురి అరెస్ట్

బళ్లారి సిటీ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): విజయనగరం జిల్లా హొసపేటలో అధిక వడ్డీ రేట్లు ఆశ చూపి కోట్లాది రుపాయల మోసం చేసిన కేసులో నిందితుడు ఏ-1 సహాముగ్గురిని అరెస్టు చేశామని, దీంతో మొత్తం అరెస్టుల సంఖ్య ఐదుకు చేరుకుందని ఎస్పీ శ్రీహరి బాబు తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన డబ్బు రెట్టింపు పేరుతో కోట్లకు కోట్లు మోసం చేసిన కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ముంతాజ్ బేగంతో పాటు నిందితులు అరిఫాబేగం, జావేద్‌లను గోవాలోఅరెస్టు చేసినట్లు తెలిపారు. కేరళకు చెందిన నస్రీన్, జాబీర్ లను అదే రాష్ట్రంలో అరెస్ట్ చేశామన్నారు. మొత్తం 8మందిపై కేసు నమోదుచేసి అరెస్టు చేసినవారిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. మిగిలిన ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తదుపరి దర్యాప్తు కోసం కోర్టు నుంచి అనుమతి తీసుకుంటామని, నిందితులను కస్టడీలోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కంప్లి, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : కురుగోడు తాలుకా పరిధిలోని ముష్టిగట్టి గ్రామం వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఎర్రిస్వామి, బసవరాజు, సర్వేష్ ముగ్గురు ముష్టిగట్టి గ్రామానికి చెందిన వారు పనుల నిమిత్తం కోసం శుక్రవారం రాతి వీరాపురం వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి ముష్టిగట్టి గ్రామానికి వస్తుండగా మధ్యమార్గంలో బైకు అదుపుతప్పి ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని గాయాలపాలయ్యారు. సంఘటన స్థలంలోనే ఎర్రిస్వామి (21) మృతి చెందారు. బసవరాజు, సర్వేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే బళ్లారి విమ్స్ తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



ఎర్రిస్వామి (ఫైల్)

ఆర్థికాభివృద్ధిలో గ్రామీణ బ్యాంకుల పాత్ర కీలకం

● సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ్



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ్

బళ్లారి సిటీ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ, ఆర్థిక రంగాల అభివృద్ధికి గ్రామీణ బ్యాంకుల సహకారం గణనీయమైనదని, యువతకు ఉపాధి కల్పించడంలో వీటికి ఎంతో ప్రత్యేకత ఉందని సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలగౌడ అన్నారు. శనివారం నగరంలోని కమ్మభవన్‌లో రెండు రోజులపాటు జరగనున్న ఆల్ ఇండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ పెడరేషన్ 15వ త్రైమాసిక సదస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. సహజ వనరులు ఉన్న బళ్లారిజిల్లాలో ఈ సమావేశం నిర్వహించడం హర్షణీయమన్నారు. సదస్సుకు మహిళలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో నిరుద్యోగం అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన టెక్నాలజీ కంపెనీ ఇన్ఫోసిస్ వందలాది మందిని ఉద్యోగాల నుండి తొలగించిందన్నారు. పెట్టుబడిదారుల కబంధ హస్తాల వల్ల దేశం ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగాన్ని రక్షించడానికి కూడా కృషి చేయాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరూ కదిలి రావాలన్నారు. గ్రామీణ ప్రాంతంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు , యువతకు సహాయం చేయడానికి 50సంవత్సరాల క్రితం గ్రామీణ బ్యాంకులు స్థాపించబడ్డాయి. ఇప్పుడు వేల శాఖలతో ఆర్థికంగా బలంగా ఉంది. ఈ బ్యాంకుల్లో 22,000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈఖాళీలనుభర్తీ చేయడానికి పోరాటం అనివార్యమని అన్నారు. కర్ణాటక హైకోర్టు,సుప్రీంకోర్టు కూడా మీ హక్కులకు సంబందించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాయి. జస్టిస్ ఓబల్‌రెడ్డి తీర్పు ప్రకారం, రోజువారీ వేతనం , తాత్కాలిక కార్మికులకు సమాన వేతనాలు చెల్లించాలని పేర్కొందన్నారు. వేతన వివక్షత పరంగా 2018 పదవీ విరమణ ప్రయోజనాల చట్టం ముఖ్యమైనది, ఆర్థిక శాఖ దీనిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. రోజువారీ వేతన కార్మికులను నిషేధించే చట్టం ఉన్నప్పటికీ చాలా సంవత్సరాలుగా దానిని తగినంతగా అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. కెనరాబ్యాంక్ మానవ వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్రన్ మాట్లాడుతూ ఈ సంఘం గత 50 ఏళ్లలో మూడు చారిత్రాత్మక విజయాలు సాధించిందన్నారు. తాను కర్ణాటక గ్రామీణ అధికారిగా ఉన్నప్పుడు ఆసంఘం పోరాట స్ఫూర్తిని మెచ్చుకున్నాను. గ్రామీణ బ్యాంకుల ఉద్యోలకు కూడా పెన్షన్ ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయి.దాదాపు సౌకర్యాలు వాణిజ్య బ్యాంకుల తరహాలోనే అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే గ్రామీణ బ్యాంకు త్వరలో ఉనికి లోకి వస్తుంది. ఇది ఈ బ్యాంకు శతాబ్దివైపు పయనించడానికి సహాయపడుతుంది. బ్యాంకులో ఎంతమంది ఉద్యోగులు ఉన్నారో, అంతే మంది పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ,కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. కెనరా బ్యాంకు తన వృత్తిపరమైన జీతం కోసం వార్షికంగా రూ.2,750కోట్ల లాభం ఆర్జించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్‌మిశ్రా, ఆల్ ఇండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ పెడరేషన్ అధ్యక్షుడు సి.రాజీవన్, సిరిగేరి పన్నరాజ్, టి.జి.విఠల్, నాగభూషన్‌రావు, గురుమూర్తి, వి.రెడ్డి, బన్నిగోల్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ఆటోడ్రైవర్లకు అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రవికుమార్

బళ్లారిరూరల్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): బళ్లారి నగరంలో అనంతపురం రోడ్డు ఫుట్‌బాల్ సభ ఆవరణంలో శనివారం సాయంత్రం ఆటో డ్రైవర్లకు అడిషనల్ ఎస్పీ రవికుమార్ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషల్ ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్లు జాగ్రత్త వహిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యాన్ని చేర్చాలని, డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఎక్కడబడితే అక్కడ ఆటోలు ఆపి వాహనదారులకు ఇబ్బంది కలిగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అయ్యన్నగౌడపాటిల్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఆటో యూనియన్ అధ్యక్షులు రాజేష్, ఆటో యూనియన్ సభ్యులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠ

కంప్లి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): కురుగోడు తాలుకా పరిధిలోని ముష్టిగట్టి గ్రామంలో శనివారం పాండురంగ రుక్మిణి విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జడసిద్దేశ్వరస్వామి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాముల వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు చేయడం హర్షణీయమన్నారు. ఉదయం మహిళలు కలశాలతో విగ్రహాల ఊరేగింపు చేపట్టారు. అనంతరం మహిళలకు ఒడినింపే కార్యక్రమం చేపట్టారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు విరివిగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.



అలంకరణలో పాండురంగడు, రుక్మిణి

అభివృద్ధి పనులకు ఎంపీ తుకారామ్ భూమిపూజ

విజయనగరం (హొస్పేట), జనవరి 8(ఆంధ్రజ్యోతి): హొస్పేట నగరంలోని పీజెనగర్, విద్యానగర్, బసవేశ్వర లేఔట్, రాజాజీనగర్, ఎంపీ ప్రకాష్‌నగర్‌లోని శంకర్‌గౌడ కాలనీ తదిరల ప్రాంతాల్లో పార్కులు అభివృద్ధి పనులకు శనివారం ఎంపీ తుకారామ్ భూమిపూజ చేపట్టారు. నగరంలోని మూడు ప్రధాన సరిళ్ల నుంచి హంపి రోడ్ మీదుగా పీఏ ప్రకాష్ నగర్ క్రాస్ వరకు నడక మార్గాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఎంఎస్ దివాకర్, జిల్లా పంచాయతీ సీఈవో పాల్గొన్నారు. సోంగ్‌జయ్ అక్రమ్ అలీ పాషా, హొస్పేట్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్, హెచ్ఎస్ మహమ్మద్, ఇమామ్, నియాజీ, మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్ రూపేష్ కుమార్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. మంజునాథ, ఎల్ఎస్ ఆనంద్, మహేష్ కుమార్, జంబునాథ్, లక్ష్మీశేఖర్, రఘు,రోహిణి, వెంకటేష్, కే మహేష్ కుమార్, మున్ని ఖాసీమ్, కనకమ్మ, షాక్షావలీ, లత సంతోష్, గంగమ్మ, నాగేంద్ర, హులుగప్ప, అధికారులు పాల్గొన్నారు.



భూమిపూజలో పాల్గొన్న ఎంపీ తుకారామ్, కాంగ్రెస్ నాయకులు

రేపు మైక్రోఫైనాన్స్ సంస్థలతో సమావేశం

● జిల్లా అదనపు కలెక్టర్ మహమ్మద్ జుబేర్



బళ్లారి సిటీ, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మైక్రోఫైనాన్స్ కంపెనీలు రుణాల రికవరీ నెపంతో రుణగ్రహీతలను వేధిస్తుండంపై సోమవారం సమావేశం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయ హాల్లో జిల్లాకలెక్టర్ ప్రశాంత్‌కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసినట్లు అదనపు డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ జుబేర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణ గ్రహీతల ఇళ్ల ముందు రాతల ద్వారా రుణ బకాయిలు రాయడం వారిని మానసికంగా వేదించడం, అసభ్యకరమైన పదాలు ఉపయోగించడం అమానుషమని, వీటిపై సమావేశంలో చర్చిస్తామన్నారు.

వాల్మీకి సంఘం పదాధికారుల ఎన్నిక



నూతన సభ్యులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న జోళదరాసి తిమ్మప్ప

బళ్లారి రూరల్, జనవరి 8(ఆంధ్రజ్యోతి): నగరంలోని మోకా రోడ్డు రేణుక కిచెన్ హోటల్ సభా ప్రాంగణంలో అఖండ కర్ణాటక వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోళదరాసి తిమ్మప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ నేతృత్వంలో నూతన పదాధికారులను వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. పదాధికారులు గౌరవ అధ్యక్షుడు జీఎం సతీష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి జనార్దన్ నాయక్ సలహాదారుడు జయరాం, రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర సంఘటన కార్యదర్శి పి జగన్నాథ్, రామకృష్ణ, సింధు, గిరి, గోవిందప్ప, విజయ్‌కుమార్, వసంత్ కుమార్, హనుమంతప్ప, ఎర్రగుడి, గోపాల్, శరణప్ప, తిప్పేస్వామి పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి



పురసభ అధ్యక్షుడికి వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నాయకులు

కంప్లి, ఫిబ్రవరి 8(ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని 23 వార్డుల్లో మౌలికసదుపాయాలు కల్పిస్తూ ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తూ పట్టణంలో మంచి పాలన కల్పించాలని రైతు సంఘం అధ్యక్షుడు శివప్పనాయక్, ఏసీ దానప్ప, రామన్న కోరారు. ఈ సందర్భంగా ఆయనకు శనివారం పురసభ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బట్ట ప్రసాద్‌కు ఉపాధ్యక్షుడు సుశీలమ్మకు రైతు సంఘం ఆధ్వర్యంలో అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో చెత్తాచెదారం తొలగించి, దోమలు వ్యాపించకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హేమయ్యస్వామి దేవేంద్ర, మురారి, కొట్టూరు రమేష్, సుదర్శన్, నాగరాజు, హుస్సేన్‌సాబ్, గంగన్న, ఇమామ్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు.

11న జెస్కామ్ ఫిర్యాదిదారుల సమావేశం

విజయనగరం (హొస్పేట), జనవరి 8(ఆంధ్రజ్యోతి): బళ్లారి సర్కిల్ కార్యాలయం పరిధిలోని జెస్కాం ఫిర్యాదుదారుల సమావేశం ఈనెల11న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. వర్క్స్ అండ్ మేయింటెనెన్స్ సిటీ డివిజన్ కార్యాలయంలో హెచ్‌టీ, ఈహెచ్‌టీ కస్టమర్ ఫిర్యాదులపై సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో వినియోగదారులు పాల్గొని ఫిర్యాదులను పరిష్కరించుకోవాలని సిటీ డివిజన్ ఈఈ ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా మౌనేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న విశ్వకర్మ నాయకులు శివకుమార్, నాగలింగాచారి స్వాములు

సిరుగుప్ప, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మౌనేశ్వరస్వాముల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. సిరుగుప్ప పట్టణం బళ్లారి రోడ్డు మార్గంలో వెలసిన మౌనేశ్వర స్వాములకు విశ్వకర్మ సమాజం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా వివిధ ధార్మిక కార్యక్రమాలను చేపట్టారు. అనెగొంది సంస్థాన పీఠాధిపతి శివకుమార్, ఉప్పర హొసళ్లి నాగలింగాచారి స్వాములకు ప్రత్యేక పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సమాజం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

మరూరు ఆంజనేయస్వామికి విశేష పూజలు

బళ్లారి రూరల్, జనవరి 8 (ఆంధ్రజ్యోతి): తాలుకాలోని మోకా సమీపంలో ఉన్న మరూరు ఆంజనేయస్వామికి శనివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ పూజలకు పలు గ్రామాల నుంచి పెద్దఎత్తున స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించినట్లు అర్చకులు హరీష్ తెలిపారు.



ప్రత్యేకాలంకరణలో మరూరు ఆంజనేయస్వామి

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం

గంగావతి రూరల్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): యువ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన గంగావతి శాసనసభ నియోజకవర్గం యువకులను బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ అధ్యక్షుడు శామిద్ మనియార్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షుడు శామిద్ మనియార్ గెలుపొందిన వారికి అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో గెలుపొందినంత మాత్రాన సరిపోదని, ఓ వైపు ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ గంగావతి తాలూకా పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోతేం చేస్తూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సాహిల్ అలి, ఖలందర్, గంగావతి విధానసభ నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎన్నికైన అద్నాన్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎన్నికైన దేవరాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



సభ్యులను అభినందిస్తున్న బ్లాక్ అధ్యక్షుడు శామిద్ మనియార్

హోసూరు జోన్



బాలల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్

హోసూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): హోసూరు టీవీఎస్ నగర్‌లోని 37 వ వార్డు ఎస్‌బీఎం కాలనీలో రూ.13 లక్షలతో కార్పొరేషన్ ప్రజా నిధులతో నిర్మించిన బాలల కేంద్రాన్ని హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాశ్ లాంఛనంగా ప్రారంభించారు. మేయర్ సత్య, డిప్యూటీ మేయర్ ఆనందయ్యలు కూడా పాల్గొన్నారు. వార్డు కౌన్సిలర్లు, పన్నుల కమిటీ ఛైర్మన్ చిన్నీరప్ప స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజారోగ్య కమిటీ నాయకుడు మాదేశ్వరన్, డీఎంకే సౌత్ జోన్ కార్యదర్శి తిమ్మరాజు, ఐఎన్‌టియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిరాజు, కాంగ్రెస్ జిల్లా మహిళా టీమ్ ఆర్గనైజర్ సరోజ, డీఎంకే ట్రేడర్స్ టీమ్ ఆర్గనైజర్ ఆంజియప్ప, వార్డు కార్యదర్శులు మురళి, నాగేశ్,జిల్లా ప్రతినిధి నాగరాజు, మిడిగరపల్లి మణి, హరితోపాటు పలువురు పాల్గొన్నారు. బాలల కేంద్రం ఉపాధ్యాయురాలు గీత కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్‌కార్డు సవరణలకు ప్రత్యేక శిబిరం

హోసూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): హోసూరు జిల్లా మత్తిగిరి బీర్గాలోని కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో రేషన్‌కార్డు సమస్యలపై ప్రత్యేక శిబిరం నిర్వహించారు. చిరునామా మార్పు, పేర్ల నమోదు, పేర్ల తొలగింపు, కొత్త కుటుంబ కార్డులు తదితర సమస్యలను శిబిరంలో వెంటనే పరిష్కరించారు. 94 దరఖాస్తులు వచ్చాయి. ప్రతి నెలా రెండో శనివారం వివిధ ప్రాంతాల్లో శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు బి.బాలాజి తెలిపారు. ఇదే సందర్భంగా కార్పొరేషన్ కౌన్సిలర్ మంజునాథ్ శిబిరానికి వచ్చి సమస్యలను వివరించి పరిష్కరించాలని అధికారులను కోరారు.



అర్జీలు అందజేస్తున్న స్థానికులు

ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు



పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ దినేశ్ కుమార్

హోసూరు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇంటిగ్రేటెడ్ సివిల్ సర్వీసెస్ గ్రూప్ 2 పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. 11 పోస్టుల కోసం కృష్ణగిరి ప్రభుత్వ విద్యార్థినుల హయ్యర్ సెకండరీ పాఠశాలలో పరీక్షలు జరిగాయి. శనివారం పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఎస్ దినేశ్‌కుమార్ పరిశీలించారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరిగాయి. 251 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో 241 మంది పరీక్ష రాశారు, 10 మంది అనివార్య కారణాల వల్ల పరీక్ష కేంద్రానికి రాలేకపోయారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగిన పరీక్షలకు 251 మంది దరఖాస్తు చేసుకోగా 236 మంది పరీక్షకు హాజరయ్యారు. 15 మంది పరీక్ష రాయలేదు. 1 చీఫ్ ఇన్విజిలేటర్, మొబైల్ యూనిట్, 2 వీడియోగ్రాఫర్లు, 1 ఆర్మ్‌డ్ గార్డ్ (మొబైల్ యూనిట్), 1 ఎగ్జామినేషన్ సెంటర్ గార్డ్‌ను నియమించారు. పరీక్షా కేంద్రంలో విద్యుత్, తాగునీరు పోలీసు బందోబస్తు సదుపాయం కల్పించారు. కృష్ణగిరి తహసీల్దార్ వళర్మతి, ప్రభుత్వ బాలికల హయ్యర్ సెకండరీ స్కూల్ ప్రిన్సిపల్ మహేంద్రన్ పాల్గొన్నారు.

హైపవర్ టవర్ల నిర్మాణానికి భూమిపూజ

హోసూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): కృష్ణగిరి జిల్లాలోని సేవగానపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి, తొరపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి, కోళదాసపురం, పలవనపల్లి పంచాయతీ పరిధిలోని అడవనపల్లి గ్రామాల్లో హైపవర్ టవర్ నిర్మాణానికి ఎంపీ గోపినాథ్ భూమి పూజ చేశారు. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా ఎంపీ ఆర్థిక సహాయ పథకం 2024-25 క్రింద 12 మీటర్ల ఎత్తులో నాలుగు పవర్ టవర్లను నిర్మించేందుకు భూమి పూజ చేశారు. రూ.1.6 కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో బీడీఓలు విజయ, కుమరేశన్, డీఎంకే యూనియన్ కార్యదర్శి గజేంద్రమూర్తి, పంచాయతీ మాజీ అధ్యక్షులు వెంకటేశ్, రామమూర్తి, రవికుమార్, వెంకటేశ్, కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు నీలకంఠన్, రాజవర్ధన్, చంద్రారెడ్డి, మైజీ అక్బర్, సాదిక్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజలో పాల్గొన్న ఎంపీ గోపీనాథ్